ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారికి వేగంగా , కఠినమైన శిక్షలు పడేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

2. నీట్ పేపర్ లీకేజీ , విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

3. దేశ విదేశాల్లోని వీక్షకులకు వినోదాత్మక , సమాచార, విద్యాపరమైన కంటెంట్‌ను ప్రసార భారతి నిరంతరం అందిస్తూనే ఉంటుందని ప్రసారభారతి సీఈవో గౌరవ్ ద్వివేది తెలిపారు.

4. 23వ కామన్వెల్త్ క్రీడలు ఈరోజు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో ప్రారంభమవుతాయి.

**PM FAST TRACK COURTS:**

పేపర్ లీకేజీలకు పాల్పడిన వారికి వేగంగా , కఠినమైన శిక్షలు పడేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి సామాజిక మాధ్యమ వేదికగా ఈ ప్రకటన చేశారు. దేశ

యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే మరేదీ ముఖ్యం కాదని పేర్కొన్నారు. ఈ విషయమై తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు.

NSD

**LS - RS - ADJOURN**

నీట్ పేపర్ లీకేజీ , విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమ పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. ఉదయం నుంచి రెండుసార్లు వాయిదా పడిన లోక్‌సభ, మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభమైనా విపక్షాల నినాదాలు కొనసాగాయి. ప్రిసైడింగ్ అధికారి దిలీప్ సైకియా సభ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరినప్పటికీ గందరగోళం తగ్గకపోవడంతో సభను రేపు ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... నీట్ అంశంపై ప్రతిపక్షాలు కోరిన తేదీ, సమయంలో సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ లీకేజీలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ నిబంధనలు విధిస్తూ చర్చ నుంచి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

బైట్ ... కిరణ్ రిజీజు, కేంద్ర మంత్రి

రాజ్యసభలో కూడా మొదటి వాయిదా తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనప్పుడు విపక్ష నేత మల్లికార్జున ఖర్గే నీట్ అంశాన్ని లేవనెత్తారు. తాము చర్చకు సిద్ధమేనని, అయితే ముందుగా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సభాపక్ష నేత జేపీ నడ్డా ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. మొదట చర్చ కావాలన్న కాంగ్రెస్ , ఇప్పుడు మంత్రి రాజీనామా అంటూ కొత్త నిబంధనలు పెడుతోందని , విపక్షాలకు సభను నడపడం ఇష్టం లేదని విమర్శించారు.

**BYTE - J P NADDA**

నిరసనల మధ్య మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభమైనా పరిస్థితి మారకపోవడంతో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభను రేపటికి వాయిదా వేశారు.

NSD

**SITHARAMAN- NEET ISSUE**

పోటీ పరీక్షల పేపర్ లీకేజీల పట్ల , ముఖ్యంగా విద్యార్థుల ఆందోళనల పట్ల ప్రభుత్వం ఎంతో సున్నితంగా వ్యవహరిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె , నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం వేగంగా స్పందించిందని చెప్పారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసే వారిని త్వరితగతిన శిక్షించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన.. విద్యార్థులకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించేందుకేనని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని , పార్లమెంట్‌లో చర్చకు ముందుకు రాకుండా సభల నడవడికను అడ్డుకుంటోందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు.

NSD

**PRESIDENT ROMANIA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన మూడు దేశాల పర్యటనలో చివరి విడతగా ఈరోజు రొమేనియా రాజధాని బుకారెస్ట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ముర్ము రొమేనియా అధ్యక్షుడు నికుసర్ దాన్‌తో చర్చలు జరుపుతారు. అనంతరం ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరగనున్నాయి. రేపు రాష్ట్రపతి ముర్ము 'భారత్-రొమేనియా బిజినెస్ ఫోరమ్ 'ను ఉద్దేశించి ప్రసంగించడమే కాకుండా, అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు. ఈ పర్యటన ద్వారా భారత్, రొమేనియాల మధ్య వర్తకం , పెట్టుబడులు, రక్షణ, సమాచార సాంకేతికత , పునరుత్పాదక ఇంధనం, విద్య, శాస్త్ర, సాంకేతికత వంటి కీలక రంగాలలో సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

NSD

**RS- JITENDRA NUCLEAR**

'న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ 'లో ప్రకటించినట్లుగా 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ సామర్థ్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం ఒక కార్యాచరణను రూపొందించిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈరోజు రాజ్యసభలో అడిగిన ఒక లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వివరాలను వెల్లడించారు. దీని ప్రకారం, ప్రస్తుతం వివిధ దశల్లో అమలులో ఉన్న ప్రాజెక్టులు క్రమంగా పూర్తి కావడం ద్వారా , ప్రస్తుతం ఉన్న 8.78 గిగావాట్ల అణువిద్యుత్ సామర్థ్యం 2031-32 నాటికి సుమారు 22 గిగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

NSD

**NDMA BRICS MEETING**

'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ రేపు న్యూఢిల్లీలో విపత్తు ముప్పు తగ్గింపుపై బ్రిక్స్ దేశాల మంత్రిత్వ స్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అధ్యక్షత వహిస్తారు. విపత్తు ముప్పు తగ్గింపులో బ్రిక్స్ దేశాల మధ్య సహకారానికి ఈ సమావేశం ఒక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. విపత్తులు అనేవి స్థిరమైన అభివృద్ధి , వాతావరణ స్థితిస్థాపకత , ఆర్థిక స్థిరత్వం , మానవ భద్రతకు వ్యవస్థాగత ముప్పుగా మారుతున్నాయనే గుర్తింపును ఈ సమావేశం ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఈ సమావేశంలో 10 బ్రిక్స్ సభ్య దేశాల మంత్రులు , ప్రతినిధి బృందాల అధిపతులు పాల్గొంటారు.

NSD

**BROADCASTING DAY - GAURAV DWIVEDI**

జాతీయ ప్రసార దినోత్సవం సందర్భంగా ప్రసార భారతి సీఈఓ గౌరవ్ ద్వివేది ఆకాశవాణి కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గత 99 సంవత్సరాలలో బ్రాడ్‌కాస్టింగ్ రంగం రేడియో నుండి టీవీకి, అక్కడి నుండి నేడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు ఎలా రూపాంతరం చెందిందో ఆయన వివరించారు. దేశ విదేశాల్లోని వీక్షకులకు వినోదాత్మక , సమాచార, విద్యాపరమైన కంటెంట్‌ను ప్రసార భారతి నిరంతరం అందిస్తూనే ఉంటుందని తెలిపారు.

బైట్ ... గౌరవ్ ద్వివేది , ప్రసార భారతి సీఈఓ

NSD

**EVE COMMONWEALTH GAMES**

23వ కామన్వెల్త్ క్రీడలు ఈరోజు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో ఘనంగా ప్రారంభమవుతాయి. 10 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పండుగలో 74 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఒలింపిక్ పతక విజేతలు నీరజ్ చోప్రా , మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహైన్ వంటి అథ్లెట్లు ఈ క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రారంభ వేడుకల కంటే ముందే భారత్ తన పతకాల ఖాతాను తెరిచింది. మహిళల 75 కేజీల బాక్సింగ్ విభాగంలో ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ 'బై' సాధించి నేరుగా సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. లవ్లీనా జూలై 31న జరిగే సెమీఫైనల్లో తాఫాకీతో తలపడనుంది. ఈ ఏడాది కేవలం 10 క్రీడాంశాల్లో మాత్రమే పోటీలు జరగనున్నాయి. అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బౌల్స్, జిమ్నాస్టిక్స్, నెట్‌బాల్, బాక్సింగ్, జూడోలు మాత్రమే ఈ షెడ్యూల్‌లో ఉన్నాయి. పారా అథ్లెటిక్స్ తో కలిపి మొత్తం 125 మంది సభ్యులతో కూడిన భారత బృందం ఈ క్రీడల్లో పాల్గొంటోంది.

NSD

**PRIME MINISTER FAST TRACK COURTS**

Prime Minister Narendra Modi announced that the Centre will set up fast track courts to ensure swift and stringent punishment for those involved in paper leaks and asserted that protecting students' future remains the government's top priority. In a Social media post, the Prime Minister said that nothing is more important than the welfare and future of the youth of the country. His statement comes amid ongoing student protests at Delhi's Jantar Mantar over the NEET paper leak case. The Prime Minister said, he has directed the concerned authorities and officials to take all necessary steps in this regard.

**NEW LS - RS - ADJOURN**

Both the Houses of Parliament have been adjourned for the day

following the opposition protest over various issues, including the NEET paper leak case and student protests. Meanwhile, Parliamentary Affairs Minister Kiren Rijiju appealed to the opposition parties, particularly the Congress, to cooperate in holding a discussion on the NEET paper leak issue. He added that the government has already conveyed its willingness to hold a discussion on the issue in both Houses, as per the date and duration desired by the opposition. Mr Rijiju appealed to the Congress party not to impose conditions, stating that such conditions may be seen as an attempt to avoid discussion. Union Minister and Leader of the House Jagat Prakash Nadda criticized the opposition, terming its conduct as highly irresponsible. He alleged that the opposition neither wants a discussion nor is willing to allow the House to function. Leader of the Opposition, Mallikarjun Kharge demanded the resignation of the Union Education Minister, saying that without his resignation the discussion will not happen. He said that Congress is not shying away from discussion.

**SANJIO EP-I 23.07.2026**

**NDMA BRICS MEETING**

The National Disaster Management Authority (NDMA) will host the BRICS Ministerial Meeting on Disaster Risk Reduction (DRR) in New Delhi tomorrow. The Ministerial Meeting of DRR Group will be chaired by Minister of State (Home) Nityanand Rai. The Ministry of Home Affairs said that the meeting marks a significant milestone in the evolution of BRICS cooperation on disaster risk reduction. It added that the meeting reflects the growing recognition that disasters pose systemic risks to sustainable development, climate resilience, economic stability and human security. Guided by the theme of "Building for Resilience, Innovation, Cooperation and Sustainability," the meeting culminates a year-long process of intensive technical consultations and consensus-building among BRICS Member Countries. The Ministers and Head of Delegations from 10 of the BRICS Member countries will participate in the meeting. The Ministry informed that the Ministers will adopt the BRICS Joint Statement on DRR, reaffirming the collective commitment of BRICS Member Countries towards strengthening disaster resilience, enhancing cooperation, and implementing the BRICS DRR Work Plan.

**<><>SAMARTH/BHANU/1835**

**SANJIO: GR EP-II 23.07.2026**

**PRESIDENT ROMANIA VISIT**

**President Droupadi Murmu arrived in Bucharest, Romania today, on the final leg of her three nation visit. After her arrival at the Cotroceni Palace, President Murmu accorded a guard of honour.** During her visit, she will hold delegation level talks with her Romanian counterpart Nicusor Dan. Several MoUs will be signed after the talks. The President of Romania and the first lady will host a state dinner in the honour of President Murmu tonight. A report

V/C-

***Tomorrow, President Murmu will address India-Romania Business Forum and have internaction with the members of the Indian community. President Murmu's visit is expected to further deepen India-Romania ties across key sectors, including trade and investment, defence, information technology, renewable energy, education, science and innovation. The visit is also aimed at enhancing cultural and people-to-people exchanges between the two countries. Romania is a valuable partner in the European Union and with the conclusion of India-EU Free Trade Agreement, bilateral economic partnership will be strengthened further in the coming years.***

**<<>>CB/SUBHASHREE MOHAPATRA/ROMANIA/WHATSAPP/1748**

**SANJIO EP-I 23.07.2026**

**BROADCASTING DAY - GAURAV DWIVEDI**

On the occasion of National Broadcasting Day today, Prasar Bharati, CEO Gaurav Dwivedi said broadcasting has evolved from radio to tv and now to digital streaming in the last ninety nine years. Talking Exclusively to Akashvani News, Mr Dwivedi said that Prasar bharati will continue to bring all kinds of entertaining, informative and educational content to the audiences within India and abroad. Talking about the launch of Prasar Bharati's OTT platform named WAVES, Mr Dwivedi said that platform already has a user base of about 1.1 crore people and is growing at rapid pace. He expressed confidence that the organisation will continue to keep bringing content to the audiences using the latest available technologies. He noted that Prasar Bharati will also keep leveraging the content to bring the output to audiences in the manner that they would want to consume.

**(BYTE - CEO PRASAR BHARATI IN GNR MAIL)**

**<><>ANKIT/NISHA/1612**

**SANJIO : PAWAN EPP 23.07.2026**

**RS- JITENDRA NUCLEAR**

Minister of State for Atomic Energy Dr Jitendra Singh has said that the Government has drawn up a roadmap for reaching the 100 Gigawatt nuclear power capacity by 2047 as announced in the Nuclear Energy Mission. In a written reply in the Rajya Sabha today, Dr Singh said, as per the roadmap, the present nuclear power capacity of 8.78 Gigawatt is expected to reach about 22 Gigawatt by 2031-32 on progressive completion of projects presently at various stages of implementation. He said another 32 Gigawatt of nuclear power capacity is envisaged to be set up beyond 2032 by Nuclear Power Corporation of India Limited, comprising indigenous Pressurised Heavy Water Reactors and Light Water Reactors by 2047, taking the capacity to about 54 Gigawatt. The Minister said, as per the roadmap, the balance of 46 Gigawatt is expected to be set up by other Public Sector Enterprises (Central and State), State Governments, Private sector and Joint Ventures in different business models, comprising of reactors of different technologies. The Nuclear Energy Mission was announced in the Union Budget 2025-26 with the objective of achieving 100 gigawatt nuclear power generation capacity by 2047 to support the vision of Viksit Bharat and the goal of net zero carbon emissions by 2070.

**<><>ANUPAM/1714**

**SANJIO EP-I 23.07.2026**

**SITHARAMAN- NEET ISSUE**

Union Finance Minister Nirmala Sitharaman today said that the government is highly sensitive to the concerns of students, particularly over competitive examination paper leaks. Talking to media, Ms Sitharaman said that the government had acted swiftly by arresting those involved in the NEET paper leak issue. She added that Prime Minister NarendraModi's announcement of fast-track courts is intended to reassure students and their families that those responsible for undermining the sanctity of examinations will be punished swiftly. Highlighting the government's response to the issue, Ms Sitharaman said that timely arrests, prompt re-examination and the declaration of results have enabled students to continue with their higher education plans without prolonged disruption.

**BYTE-NIRMALA SITHARAMAN**

**https://x.com/ANI/status/2080218298843890097?s=20**

Ms Sitharaman accused Congress of politicizing the issue and disrupting the functioning of Parliament instead of participating in a discussion on the matter. She urged Congress to take part in meaningful dialogue and discuss the issue.

**<<<>>> SHIVANG/ SUPARNA/ 1715**

**SANJIO EP-II 23.07.2026**

**EVE COMMONWEALTH GAMES**

The 23rd Commonwealth Games (CWG) will begin today in Glasgow, Scotland. Teams from 74 nations will participate in the 10-day event. Olympic medallists Neeraj Chopra, Mirabai Chanu and Lovlina Borgohain are set to represent India at the CWG 2026. Meanwhile, India have opened their medal tally at the Commonwealth Games before the opening ceremony as the Olympic medallist boxer Lovlina moved straight into the women's 75kg semifinals after receiving a bye. With only five athletes in the draw, three competitors, including Lovlina, advanced straight to the last four, while the remaining two were scheduled to contest the lone quarterfinal match. Lovlina will begin her campaign on July 31 against Taafaki in the semifinals, with a spot in the gold medal bout at stake.

The CWG 2026 will feature just 10 sports, nine fewer than at Birmingham 2022, with competitions spread across four venues within an eight-mile corridor. Athletics, swimming, 3x3 basketball, track cycling, weightlifting, bowls, artistic gymnastics, netball, boxing and judo make up the schedule for the game. Indian contingent comprises 125 members, including para athletics.

India won 61 medals at the last Commonwealth Games. However, this year's Commonwealth Games presents a different challenge with fewer medal events and a significantly smaller sporting programme.

**<<<>>> PARAS/IANS/NET/CB/ 1750**